# డ్యూయల్ ఎట్ డబుల్ రాక్




MVS PUBLICATIONS

మధుబాబు

# డ్యూయల్ ఎట్ డబుల్ రాక్

(షాడో ఎడ్వంచర్)

రచన

మధుబాబు

*© Author*

*© Madhu Baabu*

*This digital book is published by -*

*కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.*

*సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.*

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# డ్యూయల్ ఎట్ డబుల్ రాక్

న్యూఢిల్లీ పారగన్ థియేటర్లో నడుస్తోంది పారిజాతాపహరణం హిందీ సినిమా. అది ఆఖరిరోజు కావటంవల్ల థియేటర్ ఒక మోస్తరుగా ఫుల్ అయింది.

తెరమీద కనిపిస్తున్న శ్రీకృష్ణ పరమాత్మను చూసి భక్తి పారవశ్యంతో తలలు వూపుతున్నారు భక్తికల ప్రేక్షకులు. భక్తి లేనివాళ్ళు చప్పట్లు కొట్టి యీలలువేసి సంతోషిస్తున్నారు.

పారిజాత పుష్పాన్ని తనకు యివ్వకుండా తన సవతి రుక్మిణికి యిచ్చి వచ్చినందుకు కృష్ణుడిమీద కారాలు మిరియాలు నూరుతోంది సత్యభామ.

తెలుగు సత్యభామకాదు ఆమె. తెలుగు మనిషి అయినట్లయితే కృష్ణుడిని కోపగృహంలోనికి రానిచ్చి ఠపీమని తన్ని వుండేది తలమీద.

ఈమె హిందీ సత్యభామ. అందువల్ల కృష్ణుడిని కోపగృహంలోకి రానీయకుండా యాకంగా తలుపులు మూసి గడియపెట్టింది.

పాపం కృష్ణుడు!!

"ఇందుముఖీ, చంద్రవదనా, వాలుచూపుల విరబోణి నీకిది తగునా? ఎంతమందితోతిరిగినా, ఎన్నివేషాలు వేసినా నేను

నీవాడినేకాదా?? నా మనస్సు నీది, నీ మనస్సు నాది కాదా???"అంటూ కాకాపట్టాలని ప్రయత్నిస్తూ, తలుపుల్ని పట్టుకొని వేళ్ళాడుతున్నాడు.

బాల్కనీలోనుంచి ఆ సినిమాను చూస్తూన్న షాడో యిబ్బందిగా తల విదిలించి బిందువైపు తిరిగాడు.

అతని భుజంమీద తల ఆనించుకొని తదేకదీక్షగా చూస్తోంది బిందు. సత్యభామ మీద ఆమెకు సానుభూతి ఎక్కువైపోతున్నట్లు ఆమె పెదవుల బింగింపును గమనించగానే గ్రహించాడు షాడో.

పరిస్థితులు చేతులు దాటకముందే అక్కడినుంచి వెళ్ళిపోదామనే వుద్దేశ్యంతో, "పద బిందూ... బోర్ కొట్టేస్తోంది...." అంటూ కుర్చీలోనుంచి లేవబోయాడు.

లేవనీయలేదు బిందు.

"అబ్బ! ఆగురాజా...యింత చక్కటి సినిమా బోర్ కొట్టటం ఏమిటి? కాస్సేపు కూర్చో..." అంటూ మరింత దగ్గిరికి జరిగిసర్దుకు కూర్చుంది.

ఉసూరుమన్నాడు షాడో. అతని బాధ అది కాదు తలుపుల్ని. పట్టుకొని వేళ్ళాడుతున్న శ్రీకృష్ణపరమాత్మ ఎలాగోలా లోపలికి పోకుండా వూరుకోడు. పోగానే లాగిపెట్టి తంతుంది సత్యభామ ఈ దృశ్యాన్ని చూస్తే బిందుకు లేని పోని ఆలోచనలు కలిగే అవకాశాలు చాలా వున్నాయి.

"లాభంలేదు బిందూ...యీ తలనెప్పిని నేను భరించలేను పద పోదాం" అంటూ యింకో ప్రయత్నం చేశాడు కుర్చీలోనుంచి లేవటానికి.

"నథింగ్ డూయింగ్... సినిమా బ్రహ్మాండంగాఉంది. సత్యభామ పిచ్చిది కాబట్టి పక్కమీదికిఎక్కి అలకప్రదర్శిస్తున్నది. కాళ్ళు చేతులు విరగగొట్టి ఒక మూలన కూర్చోబెట్టేదాన్ని నేనయితే. నీ మనసునాది. నా మనసు నీది అని డైలాగులు వేసే మనిషి అసలు యింకొకళ్ళ దగ్గిరికి ఎందుకు పోవాలి?" షాడో మెడచుట్టూ చేయిచుట్టి యింకా దగ్గిరికి జరిగి కూర్చుంటూ అంది బిందు.

ఆమె వాలుజడలో తురుముకొన్న మూడు మూరల మల్లెపూల చెండు షాడో మీద తన ప్రభావాన్ని చూపించటం ప్రారంభించింది. పట్టుకుచ్చులవంటి ఆమె ముంగురులు ఫాన్ గాలికి చెదిరి అతని బుగ్గలమీద గిలిగింతలు పెట్టటం మొదలెట్టాయి.

ఆ ప్రయత్నంగా ఆమె నడుముచుట్టూ బిగుసుకొంది అతని ఎడమచేయి. ముందుకువంగి ఆమె బుగ్గల్ని స్పృశించాయి అతని పెదవులు.

ఉలిక్కిపడి ప్రక్కకు జరిగింది బిందు.

"రానురాను హద్దులు మీరుతోంది నీ అల్లరి. సమయం సందర్భం లేకుండా యీ గోల ఏమిటి? ఎవరయినా చూస్తే ఏమనుకుంటారు??" అతని చేతుల్ని వదిలించుకొనటానికి ప్రయత్నిస్తూ అడిగింది.

"ఎవరు ఏమని అనుకున్నా ఐ డోన్ట్ కేర్...ఇంత మంది చూస్తుంటే ఆ శ్రీకృష్ణుడు సిగ్గుపడుతున్నాడా? చూడు ఏం చేస్తున్నాడో!! తెరవైపు చూపిస్తూ అన్నాడు షాడో.

రెండు క్షణాల్లో సత్యభామను కాకాపట్టేసాడు తెరమీద శ్రీకృష్ణ పరమాత్మ. అంతటితో ఆగకుండా గట్టిగా కావలించుకొని ఏవో డైలాగులు వేస్తున్నాడు.

"ఇదేమిటి? యీ సత్యభామకు అసలు బుద్ధివుందా ఇందాకటి కోపం అంతా ఏమయిపోయింది?" ఆశ్చర్యంగా అంది బిందు.

ఆమె మాట పూర్తికాకముందే మరింత బలంగా చుట్టుకున్నాయి షాడో చేతులు! ఎంత ప్రయత్నించినా ప్రయోజనం లేకపోవటంతో విధిలేక అతని పెదవుల దాడికి లొంగిపోయింది బిందు.

అలనాటి సత్యభామ అలుక ఎందుకు మాయమైపోయిందో అప్పుడు అర్థం అయింది ఆమెకు.

అప్పుడే...ఖాళీగా వున్న ఆ బాల్కానీ చివర్నించి చిన్నగా వినవచ్చింది ఎవరో గొంతు సవరించుకున్న సవ్వడి.

ఉలిక్కిపడి షాడోనుంచి వేరయింది బిందు. తలతిప్పి చూసిన షాడోకి బాల్కనీ ద్వారం దగ్గిర నిలబడి బూట్లు వంక చూసుకుంటున్న శ్రీకర్ కనిపించాడు.

ఎర్రబడింది బిందు ముఖం. ముక్కుపుటాలు స్వల్పంగా విస్తరించాయి.

అంతచీకటిలోను ఆ లక్షణాలు శ్రీకర్‌కి అగుపించాయి ఎందుకైనా మందిదనే ఉద్దేశ్యంతో ఒకకాలును బాల్కానీ మెట్లవైపు వేసి, పారిపోవటానికి సిద్ధంగా నిలబడ్డాడు.

"ఇట్సాల్‌రైట్ శ్రీ... లోపలికి రా..." నవ్వుతూ ఆహ్వానించాడు షాడో.

"అభయం యివ్వుగురూ... లోపలికి వస్తే నా బుర్ర బొప్పెలు కట్టదని మాట యిస్తే వస్తాను... లేకపోతే అరిచి గీపెట్టినా యిక్కడినుంచి కదలను..." వున్న చోటినుంచి కదలకుండా అన్నాడు శ్రీకర్.

ఫక్కున నవ్వింది బిందు. ఎంత వేగంగా వచ్చిందో అంతే వేగంగా మాయమైపోయింది ఆమె కోపం.

"నీ తెలివికి సంతోషించాంలే కాని. లోపలికి వచ్చి అసలు సంగతి ఏమిటో చెప్పు..." అన్నది తమ ప్రక్కనే వున్న కుర్చీవైపు చేయి చూపిస్తూ.

"బాస్ నిన్ను అర్జంటుగా రష్యన్ ఎంబసీకి ప్రొసీడ్ కమ్మని చెప్పారు గురూ....పెద్ద గొడవ ఏదో జరుగుతున్నది నాకు అనుమానంగా ఉంది. వివరాలు కనుక్కుందామని ప్రయత్నించాను కాని... ప్రయోజనం లేకపోయింది." లోపలికివచ్చి కుర్చీలో కూర్చుంటూ చెప్పాడు శ్రీకర్.

థియేటర్ గోడలకు వేలాడుతున్న నో స్మోకింగ్ బోర్డులను చూడనట్లు నటిస్తూ, పాంటు జేబులో నుంచి పనామా పాకెట్‌ని తీశాడు షాడో.

మసక చీకటితో నిండివుంది థియేటర్. అంత చీకటిలోను బిందు పెదవులు వణకటం,ముఖం పాలిపోవటం అతనికి స్పష్టంగానే అగుపించాయి.

"పిచ్చిదానిలా బిహేవ్ చేయకు బిందూ.... ఇలా పోయి అలా వచ్చేస్తాను...శ్రీకర్ నిన్ను యింటి దగ్గర దింపుతాడు..." సిగరెట్ వెలిగించుకొని ఆమె చేయి పట్టుకొని లేవతీస్తూ మృదువుగా అన్నాడు షాడో.

కనుచివరలకు వచ్చిన కన్నీటి బిందువులను అతి ప్రయత్నంమీద అణుచుకొని జీవంలేని నవ్వు నవ్వింది బిందు.

* * *

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1092**

* * *

**Read other books of Mr. Madhubabu @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=20**